కథ

# కళ్యాణ ఘడియ

తెల్లని మందిరంలో౯ నల్లని కలియుగ నాయకుడిని దర్శించుకున్న విశాల్ తన మిత్రబృందంతో క సి లిఫ్ట్ దగ్గర ఉన్న మెట్లమీద కూర్చున్నాడు.

''ఈ లిఫ్ట్ ఆపరేట్ వడం నేనెప్పుడూ చూడలేదురా!'' అన్నాడు దిలీప్.

''ఆ ...అది నీలా టివాళ్ళకి కాదులే, విశాల్ లాంటివాళ్ళకు'' అన్నాడు వినయ్.

''అంటే నాలాగా బాగా వుగా ఉండి మెట్లు ఎక్కలేనివాళ్ళకా?'' అన్నాడు ి ాల్.

''ఛా! ఛా! అది కాదురా! ాలాగా బాగా డబ్బు ఉన్న బిర్లా టైపువాళ్ళకి అని అ ి'' వివరణ ఇచ్చాడు వినయ్.

''డబ్బు ఒక్కటుంటే స పోతుందా?'' నిట్టూ ర్చాడు విశాల్.

''నీకేంరా! కంప్యూటర్ ఇ జ నీర్‌వి. సొంత కంప్యూటరు కంపె , కో-డైరెక్టరు పదవి, తిరగడా కో మాటిజ్ కారు, ఉండటా కో పాలెస్ లాంటి ఇల్లు, నువ్వు ే అంటే నీకు పిల్లనివ్వడా కి మామలు క్యూలో నిలబడతార ' ఇంక ఓపికలేక లిస్టును ఆపాడు వినయ్.

''నీకున్న అసెట్స్‌లో పదో ంతు నాకిచ్చినా, ఆ దేవుడికి రోజుకో కొబ్బరికాయ ొడతాను'' అన్నాడు దిలీప్.

''ప్చ్, నాకో చెల్లి ఉంటే బ గుండును. ఎంచక్కా నీ బావనై ఉండేవాడిని'' అన్నా ు ఉదయ్.

''నీరంగు ముందు బిర్లా ందిరం పాలరాయి కూడా వెలవెలాపోతోంది తెలా '' అన్నాడు నల్లగా ఉండే వినయ్.

''మనం ఇంతగా పొగ డుతున్నా ఉలుకూ పలుకూ లేకుండా ఏమిట్రా వీ భోజు?'' కోపగించు కున్నాడు దిలీప్.

''మనమేమన్నా వీడి చంచ లమా? ఊ.. అదేప నిగా పొగిడి పనులు చే ంచుకునేందుకూ? పదండ్రా పోదాం'' అన్నాడు ఉ య్.

''ఆ..ఆ ..ఆగండాగండి. ఈ మౌనానికి వెనుక ఒక వేదన వుంది'' అంటూ వి ల్ వాళ్ళని ఆపాడు.

''ఏంట్రా అదీ?'' నిలదీశా ు వినయ్.

''నీక్కూడా వేదనలా?'' ఆ ర్యపోయాడు దిలీప్.

''మరి అది ముందే చెపొ ్పు కదా'' అంటూ స్నేహితులు ముగ్గురూ విశాల్ చ ట్టూ చేరారు.

''మీరన్నట్లు నాకు అన్నీ స ృద్ధిగానే ఉన్నాయి'' అన్నీ అనే మాట సాగదీసి మరీ ప్పాడు.

''నొక్కులు మాని సరిగ్గా చెప్పు'' అన్నాడు వినయ్.

''అన్నీ అంటే నా ఊబకాం ం కూడా.''

''దానిదేముందిరా! ఎన్ని ఒబేసిటీ క్లినిక్కులు లేవూ? ఓ పదివేలు పారేస్తే, మ్ అండ్ ట్రిమ్'' అన్నాడు దిలీప్.

''ఇప్పటివరకూ అలాంటి పదివేలు పదిసార్లు ఖర్చుపెట్టాను. ఏదో కాస్త తేడా వచ్చినా అది కేవలం ఓ నెలరోజులే. మరలా షరా మామూలే.''

''మనలో కొవ్వుని కోసి తీసేస్తారట...ఎక్కడో విన్నాను. పోనీ దాన్ని ప్రయత్నించు'' అన్నాడు ఉ య్.

''లిపో సక్షను కూడా ట్రై చేశాను. ప్చ్!''

''ఒరేయ్, ఎవరో సౌత్ ఆఫ్రికన్ అట. ఒక రకం పౌ అమ్ముతున్నాడు. కేవలం నెలరోజులలో చాలా మార్పు వస్తుందట'' ఆత్రంగా చెప్పాడు దిలీప్.

''ఊహు, ఇంక నాకు ఓపిక లేదు... ఆశ కూడా లేదు''

''ఉంటే ఉందిలేరా ఒళ్ళు! హాయిగా ఆరోగ్యంగా ఉన్నావు. పీలగా ఎండిపోయినట్లు ఉంటే ఏం బాగుం టుంది?'' తేల్చేసాడు ఉదయ్.

''అంతెందుకు? ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం లావు కాదంటి? మరి అతనికి ఎంతమంది అభిమా నులా?'' అన్నాడు వినయ్.

''మరి అతనికున్న అమృత గాత్రం, సంగీత జ్ఞా ం నాకు లేవుగా? అయినా ఆయన ఇరవై ఎని మిది వయస్సుపుడు సన్నగా ఉండేవారట.''

''అయినా ఈరోజు మరీ ఇంత ఇదిగా ఫీలైపోతు న్నావిమిటి?'' అడిగాడు దిలీప్.

''విమన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ మానాన్న ఫ్రండు. మా కంపెనీ తరపున 'కంప్యూటర్ అవేర్‌నెస్' ప్రోగాము పెట్టేందుకు డేట్ అడగమంటే ఈరోజు ప్రొద్దున కాలేజీకి వెళ్ళాను.''

''వెళ్తే'' అసహనంగా అన్నాడు దిలీప్.

''అక్కడ అమ్మాయిలు మాటలతో మనసుని తూట్లు చేశారు.''

''ఏమన్నారు''

విశాల్ చెవిలో వారి కామెంట్లు ఇల్లు కట్టుకు న్నాయి. 'పేరు విశాల్ అంటనే! నిజంగా విశాలమైన వాడే!' అని ఒక అమ్మాయి.

'మన దేశం ఎందుకు కరవుతో అల్లా స్తుందో కొంతమందిని చూస్తే అర్థం అవు తుంది' అని మరో అమ్మాయి.

'కొంతమందికి రెడీమేడ్ డ్రస్సు వేసుకునే అదృష్టం ఉండదు కదే!' అని ఒకతి.

'ఆ అవతారానికి తోడు సైటుకూడా కొడ తున్నాడే!' అని ఓ మిస్సు.

'ఆ భారీ శరీరానికి మాటిజ్ బాగాలేదు కదే! టాటాసుమో అయితే బాగుంటుంది' అని ఓ పూబోణి.

'ఇంతకీ పెళ్ళయిందో లేదో! అయితే ఈయన్ని భరి స్తున్న ఆ మహాతల్లిని చూడాలని ఉందే!' అని ఓ జాలి హృదయం.

'కంప్యూటరు కంపెనీ తరపున కాకుండా, ఏ టానిక్ కంపెనీ తరపున వస్తే సేల్స్ బ్రహ్మాండం ఉంటాయి' అని ఓ విద్యార్థి .

'కనీసం జపాన్‌లో పుట్టి వుంటే సుమో వీరుడుగా అ ప్రయత్నించి ఉండేవా పాపం!' అని ఒక కన్య.

''ఏంట్రా మాట్లాడవ్? ఏమన్నారు వాళ్ళు?'' రెట్టించి అడిగాడు ఉదయ్.

విశాల్ మౌనంగా ఉండటం చూసిన వినయ్ కల్పించుకుంటూ ''ఏదో ఒకటి కూసి ఉంటారులేరా అవన్నీ పట్టించుకోకూడదు'' అన్నాడు.

''అరె! మర్చేపోయాను ఈరోజు మనం 'కహో నా ప్యార్‌హై' సిన్మాకెళ్దాం. ఇంకో గంటలో బిగిన్ చేస్తారు. నాల్గు టికెట్లు ఉంచమని చెప్పాన్లే'' వాతావరణం తేలిక పరుస్తూ అన్నాడు వినయ్.

''నేను రాను'' అన్నాడు విశాల్.

''చాలా బాగుందంటరా! అందరూ ఐదారుసార్లు చూస్తున్నారట తెల్సా?'' అన్నాడు దిలీప్.

''సారీరా! ఈరోజు నా మూడ్ బాగాలేదు. నన్ను కాసేపు ఈ బిర్లామందిర ప్రశాంతతకి వదిలేసి మీరు వెళ్ళండి'' అన్నాడు విశాల్.

''అయితే కాసేపు మేము కూడా వెళ్ళడం లేదు. సర్దాగా ఇక్కడే కాసేపు కూర్చుందాం'' మరలా కూర్చో బోయాడు ఉదయ్.

''ప్లీజ్! మీరు సినిమాకి వెళ్ళకపోయినాసరే! నన్ను మాత్రం ఈరోజు ఒంటరిగా వదిలేయండి. ప్లీజ్!'' వేడుకోలుగా అన్నాడు విశాల్.

మిత్రులు ముగ్గురు కళ్ళతోనే సంభాషణ జరిపి, అయిష్టంగానే అక్కడినుంచి కదిలారు.

చకచకా మెట్లు దిగుతున్న మిత్రులను చూస్తూ అదే నేను వారితో వుంటే పరుగులెందుకు? చల్లగా భోంచేస్తూ మెల్లగా దిగుదాం అనేవారు అనుకున్నాడు.

కాలేజీ విద్యార్థినుల నిష్కర్ష కామెంట్ల పరంపర విశాల్ మానసిక ఘర్షణకి నాంది పలికింది. అలాంటివి ఇదివరకు ఎన్నో విన్నాడు. కాని అప్పుడు అవి అంతగా



అతనిని బాధించలేదు. కారణం ఎప్పటికైనా ఎట్లాగైనా
ఒళ్ళు తగ్గించుకోలేకపోతానా అనే క్షేమా! కానీ ఐదారే
ళ్ళుగా చేసిన ప్రయత్నాలు ఫలిం కపోవడమూ, తల్లి
తండ్రి పెండ్లి చేసుకోమని అదే నిగా ఒత్తిడి తేవ
డమూ, అతన్ని సున్నిత మనస్కు ని చేసింది.

ఒక ఆడపిల్ల తనని పెం చేసుకోవడానికి
ముందుకు వచ్చింది అంటే అది తన ఆస్తి, అంతస్థు
చూసికానీ, లేదా ఆమె తల్లి తం నోరు మూయించి
ఒప్పించైనాకానీ అయివుండాలి సుకున్నాడు విశాల్.
విద్యార్థినుల కామెంట్లతో విశా ఓ నిర్ణయానికొ
చ్చాడు. తానెవరో, తన అస్తి, అం స్థేమిటో తెలియని
యువతినే వివాహమాడాలి అని.

నమస్తే! మీ ఆలోచనలకి అంతరాయం కల్గిస్తు
న్నట్లు న్నాను'' ఒక తియ్యని గొంతు వినిపించింది.

మీరు?''

నాపేరు నూతన. నిన్న మీరు వచ్చారే, ఆ విమెన్స్
కాలేజీలో కంప్యూటర్ లెక్చరర్ని''

ఓ ..నమస్తే!''

మీరు టైంపాస్ కోసం కూర్చున్నట్లయితే కాసేపు
కూర్చుంటాను. లేదంటే...''

ఫరవాలేదు..కూర్చోండి''

నిన్న మీరిచ్చివెళ్ళిన పాంపెట్లు చదివి మా

**డా. చలసాని ఉషారాణి**

కంప్యూటరు స్టూడెంట్సు బోలెడన్ని సందేహాలతో నాద
గ్గర కొచ్చారు. రేపు ఆ పేపరు మీద ఉన్న నంబరుకి
ఫోను చేద్దామనుకున్నా. ఇంతలో మీరు కన్పించారు.''

''మీక్కావలసిన సమాచారం మా ఆఫీసు స్టాఫ్
అందిస్తారు. ఫోను చేయండి.''

''సారీ! నిజమే. మీరేదో దైవచింతనతో గుడి కొస్తే.
నేను ఇక్కడ కూడా ఆఫీసు గురించి మాట్లాడ
తప్పే!'' ఆమె లేవబోయింది.

''మీరుకూర్చోండి. సంగతేమిటంటే, నాది అడ్మిని
స్ట్రేషను సైడు మాత్రమే. టెక్నికల్ వైపు వేరేవాళ్ళు
చూస్తుంటారు. ఏమైన చిన్న సందేహాలైతే నేను తీర్చగ
లను.''

''ఓ..అదా! సరేలెండి. మీరు మీ ఓనరుగారితో మాట్లాడి ఓ టెక్నీషియన్‌ని పంపగలరా? మా బి.సి.ఎ, బి.ఎస్‌సి స్టూడెంట్సు అందరూ మీ ఆఫీసు మీద దండయాత్ర చేసే బదులు అది బెటర్ కదా?''

''తప్పకుండా అరేంజ్ చేస్తాను.''

''నా విజిటింగ్ కార్డిది. మీ టెక్నీషియన్‌ని గేటు దగ్గర చూపించి రమ్మనండి. సెలవు''

''సెలవు''

మెట్లు చలాకీగా దిగుతున్న నూతన వైపు చూసాడు విశాల్.

లేత గులాబీ రంగు చీరె, అదే రంగు జాకెట్టు, ఆమె చామనచాయకి వింత అందాన్ని తెచ్చింది. ''ఆమె నాలో పాపువంతు అయినా ఉందో లేదో అనుకున్నాడు. 'ప్చ్, నా ఆలోచనలు మళ్ళీ మొదటికే వస్తున్నాయి. కానీ ఆమె నాదగ్గర ఉన్న అరగంటలో అరక్షణమైనా నా స్థూలకాయం గురించి ఆలోచనే రాలేదు సుమా!'' అని విశ్లేషించుకున్నాడు.

మెల్లగా మెట్లు దిగుతూ కారు దగ్గరకు వచ్చేసరికి అరగంట పట్టింది. కారు నానుకొని ఒకడూ, బోనెట్ మీద కూర్చొని మరొకడూ కబుర్లాడుకుంటున్నారు.

''ఈ కారు మనదైనా బావుండును. లిఫ్ట్ ఇచ్చేవాళ్ళం''

''పోనీ స్కూటరు మెకానిజం తెల్సినా బాగుండును రిపేరు చేసిపెట్టేవాళ్ళం''

''ఫిగరు చాలాబాగుంది కదరా? నడుము వంపు ఐశ్వర్యారాయ్‌లా లేదూ?''

వాళ్ళు చూస్తున్న వైపు దృష్టి సారించి ఆశ్చర్యపోయాడు విశాల్.

స్కూటరు స్టార్టుకాక తంటాలు పడుతున్న నూతన దగ్గరకు వెళ్ళాడు.

''నన్ను చూడమంటారా?'' అడిగాడు విశాల్.

''మీరా! ష్యూర్! అరగంట నుండీ తంటాలు పడ్తున్నా'' స్కూటర్ ప్లగ్ ఊడదీసి, క్లీన్ చేసి, ఓ పది నిముషాల్లో స్కూటర్‌ని స్టార్టుచేసి ఆమెకిచ్చాడు విశాల్.

''చాలా థాంక్స్''

''దానిదేముందిలెండి''

''నిజమే. మీరు అంత శ్రమపడితే నేను కేవలం థాంక్సు అని సరిపుచ్చేస్తే ఏముందిలెండి.''

''మీరు భలే సరదాగా మాట్లాడతారే!''

''నేను కేవలం సరదాగానే మాట్లాడగలను. మీరు కష్టమైన పని కూడా సరదాగా చేసేయగలరని ఇప్పుడు గమనించాను.''

''ఒరేయ్. ఆయన నిజంగానే ఆమె కోసం శ్రమపడ్డాడు కదరా! అన్నాడు బోనెట్ మీద కుర్రాడు.

''కదుమరీ! అంత శరీరం పదినిముషాలు వంచి పనిచేయడం అంటే మాటలా!'' అన్నాడు డోరుకానుకుని ఉన్నవాడు.

ఆ మాటలు నూతన కూడా విన్నట్లుంది, తీక్షణంగా వారి వైపు చూసింది.

''అన్నట్లు ఆ కారు మీ ఆఫీసువాళ్ళదే కదూ?'' బ్లూ మాటిజ్‌ని గుర్తుపట్టి అడిగింది.

ఆ మాటలు విన్న కుర్రాళ్ళిద్దరూ కారుకు దూరంగా జరిగి ఏదో పని ఉన్నట్లు తొందర తొందరగా వెళ్ళిపోయారు.

''ఇంటర్ పిల్లలులాగా ఉన్నారు. రకరకాల కాలక్షేపాలు వెతుక్కుంటుంటారు. మీరు వాళ్ళ మాటలకి నొచ్చుకోలేదు కదా?''

''వాళ్ళ మాటలూ, మీ స్టూడెంట్ల కామెంట్లూ అన్నీ వినబడుతూనే ఉంటాయి కానీ ఏం చేయనూ? ఇలాంటి శరీరాన్నిచ్చిన ఆ దేవుడిననాలి''

''ఆ దేవుడు మీకు ఇంకా చాలా మంచి గుణాలు ఇచ్చాడు. అవి విస్మరించకండి.''

తుళ్ళిపడ్డాడు విశాల్. ''అంటే ఈమెకి నేనెవరో తెలుసా'' అనుకున్నాడు.

''ఏమిటండీ అంత ఉలికిపడతారు. మీకు దేవుడు మంచి చదువునిచ్చాడు. చక్కటి ఉద్యోగాన్నిచ్చాడు. ఆ ఉద్యోగార్థం ఓ చక్కటి వాహన యోగాన్నిచ్చాడు. అన్నిటికీ మించి, ఇతరులకు సహాయపడే మంచి గుణాన్నిచ్చాడు. అంతకంటే ఏం కావాలి చెప్పండి?''

''అన్నీ ఇచ్చినా, ఈ ఒక్క లోపం...'' అంటూ తన శరీరాన్ని చూసుకున్నాడు విశాల్.

''ఆగండాగండి. మన పని మనం చేసుకోలేనంత లావుగా ఉంటే అది లోపమే. కాని మీరు అలాకాదే. ఇతరుల పనులు కూడా చలాకీగా చేయగలుగుతున్నారు.''


''ఇంతకీ మీరు సైకాలజీ లెక్చరరా? కంప్యూటర్ లెక్చరరా?''

''వృత్తిరీత్యా కంప్యూటరు సైన్సు బోధిస్తూ, ప్రవృత్తిరీత్యా సైన్సు ప్రబోధిస్తూ ఉంటాను.''

''ఒక సెన్సిటివ్ ప్రశ్న అడగవచ్చా?''

ఒక్కక్షణం తటపటాయించింది నూతన.

''సెన్సిటివ్ ప్రశ్నేకానీ, సెన్స్‌లెస్ కానిదైతే అడగండి.''




''నాలాగా లావుగా ఉన్న వ్యక్తి, నాజూకుగా అందంగా ఉన్న మిమ్మల్ని పెళ్ళి చేసుకోమని అడిగితే ఏమంటారు?''

ఉలిక్కిపడింది నూతన-తమాయించుకుంది-

''మా అమ్మానాన్నలని అడగమని అంటాను'' అంది.

''అంటే! మీకభ్యంతరం లేదన్నమాటేగా?''

''నేనేదో లెక్చరర్‌నీ, వేలకి వేలు సంపాదిస్తున్నాననుకునేరు. నాది అన్ ఎయిడెడ్ పోస్టు. నాకొచ్చేది రెండువేలు. అందులో మిగిలేది ఎంతో మీరు ఊహించుకోవచ్చు. ఆస్తిపాస్తులు అసలు లేవు.''

''మీరు నన్ను భర్తగా స్వీకరిస్తారా?''

''మీరు సీరియస్‌గా అడుగుతున్నారా?''

''కన్పిస్తున్న ఆ బిర్లా టెంపుల్ సాక్షిగా అడుగుతున్నాను. మీరనుకున్నట్లు నేను ఆ కంపెనీ ఉద్యోగిని కాను. కో-డైరెక్టరుని. నావైపు నుంచీ పెద్దల అభ్యంతరం కూడా ఉండదు. నా విజిటింగ్ కార్డు ఇది. మీవాళ్ళని రేపు మా ఇంటికి రమ్మనండి. మావాళ్ళతో నేను చెప్పి ఉంచుతాను. సెలవు''

విశాల్ వెళ్ళిపోయిన ఐదు నిమిషాలకిగానీ నూతన జరిగిన సంఘటన నుండి తేరుకోలేకపోయింది. పరిచయం చేసుకోవాలనే అతన్ని పలకరించి, విజిటింగ్ కార్డు ఇచ్చింది. కానీ వ్యవహారం ఇంత స్పీడుగా ఇన్ని మలుపులు తిరుగుతుందనుకోలేదు. 'ఎంతైనా ఇది కంప్యూటరు యుగంకదా!' అని నవ్వుకుంది.

కానీ కట్నం ఇచ్చుకోలేని తల్లి, తండ్రి ఈ సంబంధానికి ఉబ్బితబ్బిబ్బు అవుతారు. లోగడ ముప్పావు బట్టతల వ్యక్తి వచ్చి చూసినపుడు 'జుట్టులేకపోతే ఏం నష్టం' అంది తల్లి. వాళ్ళు కట్నం అడిగేసరికి 'అక్షంతలు పోసుకుంటే గుండుమీద బియ్యం గింజ నిలవదు, కట్నం కావాలట కట్నం' అని మెటికలు విరిచింది. అంతకుముందు ఒక పొట్టివాడు వచ్చినపుడు 'రెండంగుళాలు నీకంటే పొట్టి అయినమాత్రాన నష్టమేమీలేదు' అన్నాడు నాన్న. చేస్తున్న ఉద్యోగం ఎయిడెడ్‌ది కాదని తెలిసి వాళ్ళే వెనక్కి వెళ్ళారు. ఇప్పుడు విశాల్‌ని చూసి 'కాస్త లావు అయితే ఏంటంటా?' అంటారేమో!

గణగణమని గుడిగంటల మోతతో సుదీర్ఘ ఆలోచన నుండి తేరుకుంది నూతన.

'పెళ్లైన వెంటనే విశాల్‌తో ఈ గుడికి రావాలి. విశాల్‌తో స్నేహితుల సంభాషణ స్పష్టంగా వినబడేలా చాటు కల్పించిన ఆ స్తంభం దగ్గరే విశాల్‌తో కూర్చోవాలి' అనుకుంటూ మందిరం వైపు చూసి మనసారా నమస్కరించింది నూతన.

★